జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః

# జయంతి

సంపుటి : 7 సంచిక : 4 విద్య - సాహిత్య - సాంస్కృతిక త్రైమాసిక పత్రిక జులై - సెప్టెంబర్ 2010 రూ. 50/-





## గురు శిష్యులు

Vol. 7 - No. 4 July - Sept. 2010

**Jayanthi - Bilingual**

Telugu & English

Educational, Literary, Cultural Quarterly Journal

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక

# జయంతి

సంపుటి 7 సంచిక 4

జులై - సెప్టెంబర్ 2010

**సంపాదక సలహా మండలి**

శ్రీ పొత్తూరి వెంకటేశ్వర రావు (అధ్యక్షులు)

**సభ్యులు**

ఆచార్య ఐ.వి. చలపతిరావు

ఆచార్య జె. రాఘవేంద్రరావు

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు

డా॥ జి. లక్ష్మణరావు

శ్రీమతి సుజాత గోపాల్

**జయంతి**

విడి సంచిక వెల రూ. 50/- $ 5

విశాలాంధ్ర బుక్ హౌస్‌తో సహా అన్ని

ముఖ్యమైన బుక్ హౌస్‌లలో లభించును

**ముద్రణ:**

శ్రీ ఉదయ్ ప్రింటర్స్

విఠల్‌వాడి, నారాయణగూడ

**గౌరవ సంపాదకులు**

శ్రీ జువ్వాడి గౌతమరావు

**సంపాదకుడు**

డా॥ కొండల రావు వెల్చాల

**కార్య నిర్వాహక సంపాదకుడు**

డా॥ పి. సుధాకర్ రావు

**సంయుక్త సంపాదకుడు**

ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య

ప్రచురణ:

**సిస్టర్ నివేదిత ఫౌండేషన్ వారి**

**విశ్వనాథ సాహిత్య పీఠం**

11-4-654/3, రెడ్‌హిల్స్, లక్డీకాపూల్,

హైదరాబాద్ - 500 004.

ఫోన్: 23396358, 23305134

website: www.ejayanthi.com

సంపాదకీయం

# గురుశిష్యులు

**కాలాన్ని** ముక్కలు చేసి ప్రతి ముక్కనూ ప్రయోజనకరంగా మలచుకోగల క్రమశిక్షణ ఉన్నవారు – తాము నడచిన దారంతా సుగంధాలు చల్లి పరిమళ భరితం చేయగలరు. అద్భుతాల్ని సృష్టించగలరు. సముద్రాల్ని ఈదేయగలరు. సమకాలికుల చేతనే కాదు, భవిష్యత్తరాల వారిచేత కూడా 'భళీ' అనిపించుకోగలరు! ఆ కోవకు చెందిన వారే ఈ గురుశిష్యులు!

**ఆచార్య సి.నారాయణరెడ్డి, ఆచార్య ఎన్.గోపీలు.**

ఆచార్య సి.నారాయణరెడ్డి షష్టిపూర్తి నాటికి ఆయనకు నాలుగు దశాబ్దాల సాహిత్య చరిత్ర ఉంది. ఎన్.గోపీ షష్టిపూర్తి నాటికి వీరికి నాలుగు దశాబ్దాల సాహిత్య చరిత్ర ఉంది. 1976లో గోపీ తొలి కావ్యం 'తంగెడుపూలు'ను సినారె ఆవిష్కరించారు. అంతకుముందు నుంచీ గోపీ కావ్య పరిమళాలను వెదజల్లుతూనే ఉన్నారు.

'సమన్వయ దృక్పథం'తో పాతకొత్తల మధ్య ఇద్దరూ మేలు కలయికగా నిలిచారు. సంప్రదాయాల్ని నిరసించక గురువు అన్నట్లు "ప్రణయమును, ప్రళయమును తుల్యాభిరుచితో కవితా వస్తువుగా" ఇద్దరూ స్వీకరించారు. అభ్యుదయ, దిగంబర కవిత్వోద్యమాల మధ్య కాలంలో వచ్చిన ఈ సమన్వయ ధోరణిలో ఇద్దరూ శిఖరాయమానంగా నిలవడం చారిత్రక సత్యం.

గురువు పాఠాలు విన్న చోటే శిష్యుడు పాఠాలు చెప్పడం, గురువు ఉపాధ్యక్షులైన విశ్వవిద్యాలయానికే శిష్యుడు ఉపాధ్యక్షుడు కావడం యాదృచ్ఛికమని ఎలా అనుకోగలం?

"ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు; ప్రయోగములు" తో గురువు సమగ్ర పరిశోధనల్లో మొదటి పంక్తిలో నిలిస్తే, "ప్రజాకవి వేమన" తో శిష్యుడు ప్రజాదరణ పొందిన పది పరిశోధనల్లో ఒకడిగా నిలిచారు. అంతేనా?! తన పరిశోధనకు ఫుల్‌స్టాప్ లేదని వేమన పద్యాల పారిస్ ప్రతిని వ్యయప్రయాసల కోర్చి తెప్పించి ప్రచురించారు. వేమన పద్యాల్లో ఆయనవేవో ప్రక్షిప్తాలేవో తేల్చడానికి ఎన్నో సంవత్సరాలు కృషి చేశారు. వేమనలోని తాత్విక సౌందర్యాన్ని పరిచయం చేస్తూ ఇప్పటికీ వేమన గోపీగా పేరొందుతున్నారు. 1973లో 'మంటలు మానవుడు' తో గురువు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు సొంతం చేసుకున్నారు. మానవుడికి పట్టంకట్టి, అనంత జీవన ప్రయాణాన్ని, చైతన్య పరిణామాన్ని, వికాసక్రమాన్ని, బహుముఖీనతని తన 'విశ్వంభర'లో చిత్రించి అదే గురువు అఖిల భారత స్థాయిలో జ్ఞాన పీఠాన్ని అధిరోహించారు.

**"కాలానికి కన్నం చేస్తూ**
**మనిషి మొక్కై చీల్చుకొస్తాడు**
**భూమ్యాకాశాల రహస్యాలు విప్పే మనిషి**
**పొరలు పొరలుగా ఎదిగిపోతాడు"**

అంటూ ఈ శిష్యుడు తన 'కాలాన్ని నిద్ర పోనివ్వను' గ్రంథంతో ఢిల్లీ కేంద్ర సాహిత్య అకాడమీ కోటలో 2000లోనే పాగా వేశారు. ఢిల్లీలోనే ఇంకెన్ని పీఠాల్ని అధిరోహిస్తారో కాలమే చూపాలి.

దశాబ్దాల కవితా ప్రస్థానంలో తను సాధించిన కవితా పరిణతని ఛందోవైవిధ్యాన్ని గురువు గజళ్లుగా, 'ప్రపంచపదులు'గా ప్రజలవైపు మళ్లించారు. 1984లోనే తెలుగు గజళ్ళను ఆయన ఆవిష్కరించారు. స్వయంగా గానం చేశారు. అయితే గజళ్లకు ఆద్యుడు దాశరథి అయినా ప్రపంచ పదులకు మాత్రం ఆయనే ఆద్యుడయ్యారు. అయితే ఆ ప్రపంచ పదుల ఛందస్సు నందుకొన్నవారు మాత్రం వేళ్లమీద లెక్కబెట్ట గలిగినంతమందే. 20–25 మాత్రలతో ఈ శిష్యుడు వదిలిన నానీలు మాత్రం ఆంధ్రదేశాన్ని చుట్టుముట్టాయి. కానీ వీటిలో ఆయనలా 'నానీలు' రాసినవారిని మాత్రం ఆయన ప్రకారమే... వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ఒక ప్రక్రియ నిలబడగలగడానికి దానిని రాసేవారు కారణమౌతారే తప్ప ప్రక్రియ కాదని అది రుజువు చేస్తోంది.

కవులం కాబట్టి కవిత్వమే రాసుకుందాం అంటుంటారు కొందరు. విస్తృతి తెలియాలంటే కవులైనా, ఇతరులైనా వివిధ ప్రక్రియల్లో రచనలు చేసి తమ ప్రజ్ఞ నిరూపించుకోవాలి. ఆ విధంగా చూస్తే గురుశిష్యులిద్దరూ స్వతహాగా కవులే అయినా పలు ప్రక్రియల్లో ఆరితేరారు. గురువు వచన కవిత్వం, పద్య కవిత్వం, నాటికలు, లలిత గేయాలు, గేయ నాటికలు, వ్యాసాలు, విమర్శ,

అనువాదాలు, సినిమా గీతాలు తదితరాల్లో తనని తాను నిరూపించుకున్నారు. ఈ శిష్యుడు మాత్రం గేయాలు, గేయనాటికలు, సినిమా గీతాల జోలికి వెళ్లకున్నా యాత్రా సాహిత్యం ద్వారా తను సందర్శించిన మారిషస్, సైప్రస్, అమెరికా, ఇంగ్లాండు పర్యటనలను చిత్రించి తన విలక్షణత్వాన్ని ప్రదర్శించారు. సాహిత్యంలో గోపీ స్థానం కవిగానా? విమర్శకుడిగానా? పరిశోధకుడిగానా? అంటే... వారి మాటల్లోనే కవిగానే అనవలసి వస్తుంది.

గురువుగారికి ఎన్ని సాహితీ, సాంస్కృతిక సంస్థలతో సంబంధాలున్నాయో అన్నింటితోనూ శిష్యుడికీ సంబంధముంది. అయితే గురువు నిన్నమొన్నటి వరకు నిత్య ఉపన్యాసకుడు. ఒక్కోరోజు మూడు సభల్లో ముఖ్య అతిథిగా, అధ్యక్షుడిగా, వక్తగా ముచ్చటించిన సమర్థులు. మాటలతో మైమరిపించగలిగినవారు. శిష్యుడికి మాత్రం ఆ వరం అంతగా తన 'పరం' కాలేదు. విషయ ప్రాధాన్యంతో ముక్తసరిగా మురిపించగలరు.

ఇద్దరూ పల్లెనించి వచ్చి పట్నాన్ని దాసోహం చేసుకున్నవారే. రోజూ కలం పట్టందే నిద్రపోనివారే. శిష్య ప్రశిష్యుల్ని ఆదరించేవారే. సాహితీ సాంస్కృతిక రంగాల్లో ఎదురులేని ధీరులే.

క్షణాల్లో తమ మాటల చందన లేపనాలతో సభికుల్ని సమ్మోహన పరచగల చతురులే.

ఒకే సభలో ఇద్దరూ పాల్గొన్నా ఒకరిపట్ల మరొకరు తమకున్న ఆత్మీయతలతో అందర్నీ ఆకట్టుకునే వారే. 1976లో శిష్యుడి తొలి కావ్యాన్ని ఆవిష్కరించడం, నలభై ఏళ్ళ తరువాత అదే శిష్యుడి షష్టి పూర్తి సభలో ముఖ్య అతిథి కావడం గురువుగా సినారెకి, శిష్యుడిగా గోపీకి ఇద్దరికీ అదృష్టమే.

**అంతటి గురువున్నందుకు శిష్యుడు,**
**ఇంతటి శిష్యుడున్నందుకు గురువు**
**ఇద్దరూ అభినందనీయులే!**
**ఇది అమ్మ సరస్వతి ఆనందించి అభినందించే**
**సమయమే!**

**– డా॥ కొండలరావు వెల్చాల**

## రాజగోపురం - ఆ రెండు పక్షులు

**- డా॥ ఎన్.గోపి**

**ఆ పక్షులు**
కృష్ణదేవరాయలు పంపిన
ప్రతినిధులు కాకపోవచ్చు.
పరాభవంతో కుమిలిపోయిన
గజపతుల ఆత్మలకు
కల్లోల ప్రతీకలూ కాకపోవచ్చు.
కూలిన శిథిలాల్లో విరిగిన బతుకుల ముందు
అంగలార్చే నిర్వాసితులేమో!
పెళ్లలకింద ఊపిరిపీల్చే
జ్ఞాపకాల కడసారి ముల్లులేమో!
ఐదు శతాబ్దాలు
ఒక్క క్షణంలోకి కుదించుకుపోయినట్లు
ఏడంతస్తుల క్లాసిక్ అందాలన్నీ
ఏడు పిడికిళ్లమట్టిగా మారినట్టు
శివుడు తన ముంగిటినే
తన మూడో కన్ను తెరిచి చూసినట్టు
కాలమా!
నువ్వొక అంతుపట్టని కావ్యానివి
నీలోని ప్రతి ఆశ్వాసం
ఒక నిశ్వాసం
చరిత్ర ధరిత్రికి చేరుకుంది గాని
వందలాది పక్షులు
గూళ్లులేని అనాథలయ్యాయి.
ఉదయసూర్య బింబాన్ని
కాస్తకాస్త ఆరగిస్తూ
కిరణాలను సంగీత చరణాలుగా మార్చి
ఆ లలిత లలిత గాంధర్వాల
రెక్కలు తెగి విలపిస్తున్నాయి.
ఇప్పుడవి శపిస్తున్నదెవరిని?
"నేనెరుగ నేనెరుగ మీ శివుడి నడుగు"
అన్నాడు ధర్మకర్త.

**(శ్రీకాళహస్తిలో క్రీ.శ.1516లో గజపతులపై యుద్ధ విజయానికి ప్రతీకగా శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన రాజగోపురం 26-5-2010న కుప్పకూలినప్పుడు)**

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=758

* * *

**Read Jayanthi Magazines @**

http://kinige.com/kbrowse.php?via=author&id=163